RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 231 పేజీలు - 08 శుక్రవారం 17 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా

త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష




## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్



తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 16: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల

మిగతా2లో...



## బోనమెత్తిన గోల్కొండ

- గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు
- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు
- వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16: గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ,

మిగతా2లో...

# సీతారామను పూర్తి చేస్తాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్టు బీఆర్ఎస్ నేతల డ్రామాలు : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తొలి అక్షరం/సత్తుపల్లి, జూలై 16:గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది సీతారామ ఎత్తిపోతల పథకాన్ని శరవేగంగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంటకు వచ్చిన ఆయన నీటిపారుదల శాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి యాతాలకుంట సొరంగ కాలువ మార్గాన్ని (టన్నెల్) పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ జూలూరుపాడు టన్నెల్‌ను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్‌ను గోదావరి జలాలతో నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల రీ-డిజైన్ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల అంచనాలను భారీగా పెంచి ప్రజాధనానికి నష్టం కలిగించారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో

మిగతా2లో...

## వేర్ హౌసింగ్ సామర్థ్యం పెంపు

వచ్చే 20 ఏండ్ల గిడ్డంగుల అవసరాలపై అధ్యయనం చేయండి

వడ్డీ భారాలు తగ్గించుకోవాలి

ప్రభుత్వ కార్పొరేషన్లకు మంత్రి తుమ్మల సూచన




## ఎడ్యుకేషన్ జిహాద్‌పై బిజెపి ఆగ్రహం

- సైదాబాద్ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి
- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు డిమాండ్

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16: 'ఎడ్యుకేషన్ జిహాద్' ఉదంతాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి స్పష్టం చేశారు. ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిష్పాక్షిక మైన, సమగ్రమైన దర్యాప్తు జరపాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు కారకులైన ప్రతి ఒక్కరిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని రాంచందర్ రావు పేర్కొన్నారు. సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు



రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందంటూ ఆయన మండిపడ్డారు. ఇందుకు

మిగతా2లో...

## రిటైర్డ్ ఇంజనీర్లు సలహాలు ఇస్తే బెదిరింపులా..?

- కరెంట్ లేక అల్లాడుతుంటే పట్టించుకోరా..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16: రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్‌తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది మీరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నీరందంచండి..కరెంట్ ఇవ్వండి.. విద్యుత్ సామర్థ్యం ఉన్నది.. విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. బొగ్గు లేక విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. దృష్టి పెట్టండి అని ప్రభుత్వాన్ని ముల్లు కట్టె పెట్టి నిద్రలేపుతున్నాం. మీకు విషయాలు చెబుతున్నమన్నారు. రాజకీయాలు చేయడం మీరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచండి.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్ రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కమీషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం

మిగతా2లో...



## యూకెతో ఆర్థిక ఒప్పందంతో అధిక ప్రయోజన్

తెలంగాణకు అనుకూలంగా మలచకుంటాం

యుకెకు ఎగుమతులు పెంచుతాం: మంత్రి శ్రీధర్ బాబు

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16: భారత్- యునైటెడ్ కింగ్ డమ్ ల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం వల్ల తెలంగాణా గరిష్ఠ ప్రయోజనం పొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఒప్పందం వల్ల దేశం నుంచి ఎగుమతి అయ్యే 99 శాతం పారిశ్రామిక ఉత్పత్తులపై యుకె సుంకాలను తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. యుకె డిప్యూటి ట్రేడ్ కమిషనర్ చంద్రు కె అయర్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన ప్రతినిధి బృందంతో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం భారీగా వృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు. రెండు దేశాల మధ్య రూ.32.56 లక్షల కోట్ల వాణిజ్యానికి అవకాశం ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణాలో పారిశ్రామిక వస్తూత్పత్తి, లైఫ్ సైన్సెస్, ఏవియేషన్, డిఫెన్స్, ఐటి, సెమి కండక్టర్స్, చిప్ ల డిజైన్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులకు అత్యంత అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.

మిగతా2లో...

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

- మంత్రి సీతక్క వెల్లడి



## 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కేంద్ర ప్రభుత్వం 5 కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో కీలక సవరణలు చేపట్టనుంది. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లుపై ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'పై తుది నిర్ణయం తీసుకోనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సరికొత్త బిల్లులను ఈ సమావేశాల్లో తీసుకురానుంది. రాష్ట్రాలు సొంతంగా ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అదనపు నిధుల వ్యయంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించనుంది. ఆగస్ట్ 13వ తేదీతో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16:** కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. పుస్తకాలలోని అంశాలు, సమకాలీన సామాజిక, పరిపాలనా, ప్రజా విధానాలపై పవన్ కల్యాణ్‌తో గవర్నర్ ఆసక్తికరంగా చర్చించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్థన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు. ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

## రిటైర్డ్ ఇంజనీర్లు సలహాలు ఇస్తే బెదిరింపులా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు-వాతలు తప్ప ఏమీ లేవన్నారు. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ వేస్తారట. రైతులకు నీళ్లు ఇవ్వమంటే రక్తం పారిస్తామంటున్నారు. రెండు పంటలకు బోనస్ ఎగ్గొట్టారు. విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ సామర్థ్యం ఉన్నా ఉత్పత్తి చేయలేకపోతున్నారు. 7,180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంటే 3100 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం 33 శాతం మాత్రమే. ఎల్‌నినో వస్తుందని తెలిసినా ముందస్తు ప్రణాళిక లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారిశ్రామిక వేత్తలు, ప్రజలపై భారం పడుతోందన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

**తొలి అక్షరం/ములుగు,జూలై 16:** ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం, మంగపేట, ఏటూరునాగారం ఏజెన్సీ మండలాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో అటవీశాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ జిహాద్‌పై బిజెపి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పాతబస్తీ సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి కల్మా, సూరా అల్-ఫాతిహాలను చదివి రావాలని హోమ్‌వర్క్‌గా ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్' అని, రేవంత్ చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. తమ బిడ్డ చేత బలవంతంగా కల్మా రాయించడాన్ని గమనించి, పాఠశాల యాజమాన్యాన్ని ధైర్యంగా నిలదీసిన ఆ చిన్నారి తల్లి సాహసాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఒక ముస్లిం టీచర్‌ను బాధ్యతల నుంచి తప్పిస్తే సరిపోదని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్కూల్ మేనేజ్‌మెంట్‌దేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణ అని రాంచందర్ రావు పేర్కొన్నారు. హిందూ విద్యార్థులు, వారి కుటుంబాల భద్రత, ఆత్మగౌరవం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కళ్లు మూసుకుని వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హిందూ విద్యార్థులపై వారి మతానికి సంబంధం లేని ప్రార్థనలు, కల్మాలు బలవంతంగా రుద్దడం ఏమాత్రం సహించబోమన్నారు. కొన్ని కాన్వెంట్ స్కూళ్లలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టుకుని రాకూడదని ఒత్తిడి చేస్తూ మతాచారాలకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యా సంస్థలు విద్యను అందించాలే తప్ప, విద్యార్థులపై ఏ మతాన్నీ రుద్దే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ హక్కులను గౌరవించాల్సిన బాధ్యత అన్ని పాఠశాలలపై ఉందన్నారు.

# సీతారామను పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఇందిరమ్మ సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రూపొందించారని, వాటిని పక్కనపెట్టి సీతారామ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.135 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామనీ, అవసరమైన బిల్లులను సిద్ధం చేసి వెంటనే పంపాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు తెలిపారు.

**లక్షలాది ఎకరాలకు సాగునీరందించినట్టు ప్రచారం : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించినట్టు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాల అనుమతులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. గత ప్రభుత్వం సాయిల్ టెస్ట్‌లు నిర్వహించకుండా నిర్మాణాలు చేపట్టడం వల్లే మేడిగడ్డ బ్యారేజీ సమస్యలు తలెత్తాయన్నారు. మిగిలిన బ్యారేజీల భద్రతపై కూడా నిపుణుల సూచనలు ఉన్నాయనీ, ప్రస్తుతం మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో ప్రభుత్వం నిర్ణయించిన విధానం ప్రకారం వేగంగా పరిహారం చెల్లింపులు చేస్తామని, అధికారులు ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.

**కరువు పరిస్థితుల్లోనూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు : మంత్రి పొంగులేటి**

కరువు పరిస్థితుల్లోనూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రారంభించిన అన్ని నీటిపారుదల పనులను నిజాయితీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నాగార్జునసాగర్, వైరా--లంకసాగర్ ప్రాజెక్టులు, ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా సాధ్యమైనంత మేరకు 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రారంభించిన ప్రాజెక్టులను డిజైన్ మార్పుల పేరుతో ఆలస్యం చేయకుండా వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు దివాకర టీఎస్, అంకిత్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మొహమ్మద్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, సత్తుపల్లి, కల్లూరు ఏఎంసీ చైర్మెన్లు దోమ ఆనంద్ బాబు, బాగం నీరజదేవి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, ఇరిగేషన్ సీఈలు శ్రీనివాస రెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీఎస్ఈ యుగంధర్ రావు పాల్గొన్నారు.

# బోనమెత్తిన గోల్కొండ

(మొదటి పేజీ తరువాయి)

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరఫున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

# వేర్ హౌసింగ్ సామర్థ్యం పెంపు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16:** రాష్ట్రంలో రైతులకు గోదాముల సౌకర్యాన్ని మరింత విస్తరించేందుకు తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రెండేండ్లలో ప్రస్తుతమున్న సామర్థ్యానికి అదనంగా మరో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే వడ్డీ భారాన్ని తగ్గించుకుంటూ ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, హాకా కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఆధీనంలో 52 సొంత గోదాములుండగా వాటి నిల్వ సామర్థ్యం సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులని తెలిపారు. ప్రస్తుతం ఈ గోదాముల్లో 104 శాతానికి పైగా ఆక్యుపెన్సీ నమోదై 6.33 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ ఉన్నాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఈజీ, ఇన్వెస్టర్ గోదాములు, అద్దె గోదాములతో కలిపి మొత్తం 524 గోదాములను ప్రస్తుతం వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 48 కొత్త గోదాముల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో 32 గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామనీ, వీటి ద్వారా మరో 3.25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో సుమారు 15 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యాన్ని కల్పించేలా ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. ప్రతి కొత్త గోదాంపైనా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని సంస్థల పరిధిలోని గోదాములన్నింటినీ ఒకే సమన్వయ వ్యవస్థ కింద నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## యూకెతో ఆర్థిక ఒప్పందంతో అధిక ప్రయోజన్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను వృద్ధి చేసామని, యుకె పారిశ్రామికవేత్తలు వీటిని వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రం నుంచి యుకెకు ప్రస్తుతం రూ.3,553 కోట్ల విలువైన ఎగుమతులు మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాల వల్ల ఎగుమతులను భారీగా పెంచుకునే అవకాశం ఏర్పడిందని వివరించారు. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం తెలంగాణాలోనే జరుగుతున్నాయని, వ్యాక్సిన్ ఎగుమతుల్లో 30 శాతం రాష్ట్రానిదేనని శ్రీధర్ బాబు తెలిపారు. విమానయాన రంగానికి అవసరమైన ప్రిసిషన్ విడిభాగాల ఉత్పత్తిలో తెలంగాణా అగ్రస్థానంలో ఉందని గుర్తు చేసారు. ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్ సంస్థలు ఎయిర్ బస్, బోయింగ్, రోల్స్ రాయిస్, విమాన ఇంజన్ల తయారీ సంస్థ ప్రాట్ అండ్ విట్నీస్, డసో ఏవియేషన్ ఉత్పత్తి చేసే రఫేల్ విమానాల విడిభాగాల తయారీ, ఓవర్ హాలింగ్ సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని తెలిపారు. టాటా అడ్వాన్సుడ్ సిస్టమ్స్, సఫ్రాన్ ఏవియేషన్ సంస్థలు పరిశ్రమలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. హైదరాబాద్ లో ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా పలు ప్రఖ్యాత సంస్థలు 350 జిసిసి కేంద్రాలను ఏర్పాటు చేసాయని చెప్పారు. యుకెకు ఎగుమతి చేయగలిగే వస్తువుల తయారీపై స్థానిక పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేసి సిఇటిఏ ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఇండస్ట్రీస్ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆధిత్యకు శ్రీధర్ బాబు సూచించారు. యుకె నుంచి భారత్ పర్యటించే మేయర్ల బృందాన్ని హైదరాబాద్ ను కూడా సందర్శించేలా చూడాలని చంద్రు కె అయ్యర్ ను మంత్రి కోరారు. అధికారులతో కలిసి యుకెను సందర్శించి అక్కడ పారిశ్రామిక, వాణిజ్య ఎకోసిస్టంను పరిశీలించాలని చంద్రు అయ్యర్ శ్రీధర్ బాబును ఆహ్వానించారు. యుకె ప్రతినిధి బృందంలో సిద్దార్థ్ విశ్వనాథన్, నళిని రఘురామన్, ప్రవీణ్ పద్మనాభన్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆషాఢ బోనాల సందడి

• ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 16:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారిక పర్యవేక్షణలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ బోనాల జాతరను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధమైంది.

# పేద విద్యార్థులను చదువులకు దూరం చేయడమే రేవంత్ సర్కార్ కుట్ర

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూలై 16:** పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వేముల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నెలల తరబడి స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సుమారు రూ.10,500 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద కుటుంబాల విద్యార్థులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అనేక ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు టీసీలు, మెమోలు, డిగ్రీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని, పూర్తి ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఒత్తిడి చేయడం అత్యంత దారుణమని అన్నారు. దీనివల్ల విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను బలోపేతం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆచరణలో మాత్రం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధానాలను అమలు చేస్తోందని మండిపడ్డారు. ఒకవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, మరోవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే నిర్ణయాలు తీసుకోవడం పూర్తిగా విద్యార్థి వ్యతిరేక చర్యలేనని అన్నారు. విద్యను హక్కుగా కాకుండా భారంగా మార్చే ప్రభుత్వ విధానాలను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని, ఫీజులు చెల్లించలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్లు నిరాకరిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్, మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్, మండల నాయకులు మల్లేష్, అరవింద్, సతీష్, నిఖిల్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల జాప్యంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు వెంటనే పూర్తి చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**తొలి అక్షరం/చౌటుప్పల్ జూలై 16:** చౌటుప్పల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేసి తక్షణమే పూర్తి చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధాన రహదారిపై పనులు ఆలస్యమవడం వల్ల రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని, ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు వెంట ఉన్న చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలకు వ్యాపారం పూర్తిగా దెబ్బతిందని, వినియోగదారులు దుకాణాలకు చేరుకోలేకపోవడంతో వ్యాపారులు ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిరు వ్యాపారులు, దినసరి ఆదాయంపై ఆధారపడే కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇకపై కాలయాపన చేయకుండా అవసరమైన నిధులు, యంత్రాంగాన్ని సమకూర్చి రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, నిర్లక్ష్యం కొనసాగితే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దులపల్లి ఎస్ఐఆర్‌లో 100 శాతం పూర్తి.. బీఎల్ఓ మొండయ్యకు సర్పంచ్ ఘన సన్మానం



**తొలి అక్షరం/మహాదేవాపూర్ జూలై 16:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో మరోసారి ఆదర్శంగా నిలిచింది. గ్రామంలోని 165వ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న మొత్తం 536 మంది ఓటర్ల వివరాలను 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసి మండలంలోనే తొలి గ్రామంగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత గ్రామపంచాయతీ కార్యాలయంలో బీఎల్ఓ మొండయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు విజయవంతంగా పూర్తి చేయడం ఆయన కర్తవ్యనిష్ఠకు నిదర్శనమని కొనియాడారు. సర్పంచ్ సరిత మాట్లాడుతూ, గ్రామ ప్రజలు, ఎన్నికల సిబ్బంది సమష్టి సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. బీఎల్ఓ మొండయ్య సేవలను అధికారులు కూడా ప్రశంసించారని తెలిపారు. మద్దులపల్లి సాధించిన ఈ ఘనత ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

# యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ యువజన నాయకులు గడగొటి మధు యాదవ్



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 16:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిగా విస్మరించి రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులను మోసం చేసిందని బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం నాయకులు గడగొటి మధు యాదవ్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, యువత సంక్షేమం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం ఖాళీల భర్తీపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సరూర్‌నగర్‌లో నిర్వహించే "నిరుద్యోగ సంగ్రామ సభ" రాష్ట్ర యువత ఆకాంక్షలకు వేదిక కానుందని తెలిపారు. ఈ సభలో నిరుద్యోగ యువత భవిష్యత్తు, విద్యార్థుల హక్కులు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల జారీ, యూత్ డిక్లరేషన్ హామీల అమలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ భృతి అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యార్థులు, బీఆర్ఎస్ శ్రేణులు, యువజన నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జూలై 18న సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ సంగ్రామ సభను విజయవంతం చేయాలని గడగొటి మధు యాదవ్ పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ హక్కుల సాధన కోసం గొంతు కలపాలని ఆయన కోరారు.

# వర్షాలు కురవాలని గ్రామదేవతలను వేడుకున్న మహిళలు

- బొడ్రాయికి నీళ్లు పోసిన గ్రామస్తులు



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 16:** రామన్నపేట మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు వర్షాలు కురవాలని అమ్మవారిని వేడుకుంటూ గ్రామంలో ఉన్న బొడ్రాయికి బోనం పెట్టి నీళ్లు పోయడం జరిగినది. గ్రామస్తులంతా గ్రామదేవతలను వేడుకొని గ్రామ ప్రజలను కాపాడాలని వర్షం వస్తే పాడిపంటలు చల్లగా ఉంటాయని అమ్మవారిని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి ఉపసర్పంచ్ కన్నెబోయిన మల్లయ్య వార్డ్ మెంబర్లు నకిరేకంటి ప్రశాంత్ చిట్టి మల్ల చంద్రకళ. చిట్టి మల్ల. లక్ష్మి  గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామదేవతలను వేడుకున్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని రామన్నపేటలో మహాధర్నా

## విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9, ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి

## ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు: పల్లగొర్ల మోదీరాందేవ్





**తొలి అక్షరం/రామన్నపేట జులై 16:** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో రామన్నపేటలో మహా ధర్నా నాయకులకు పోలీసులకు వాగ్వాదం తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అక్కినపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు సురేష్, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు రామన్నపేట సుభాష్ సెంటర్లో మహాధర్నా రాస్తారోకో చేశారు విద్యార్థులు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి, పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి,, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గుర వుతున్నారు కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలమతనం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిలువున ముంచింది హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, ఊరెళ్ళ మహేష్ బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్, మనీష్, అనిత, లింగస్వామి, వినయ్, వెంకట్, భాస్కర్, రమాదేవి, ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 16:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి తనయుడు, సుశీ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఎండీ కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, శంషాబాద్ విమానాశ్రయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు అబ్బనబోయిన రాము యాదవ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి ఆయురారోగ్యాలతో, విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లెంకలపల్లి ఉప సర్పంచ్ మెతరి శంకర్, దాడి యశ్వంత్ రెడ్డి, పున్న మహేష్ తదితరులు పాల్గొని కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వాన నీటిని ఒడిసి పడదాం భూగర్భ జలాలను సంరక్షించుకుందాం

**ప్రతి ఇంటా ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి**

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్**

తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 16:భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వాన నీటిని సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పరిరక్షించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 'జలశక్తి అభియాన్' కార్యక్రమంలో భాగంగా "వాన నీటిని సంరక్షిద్దాం ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుందాం" అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "నీరు జీవనాధారం. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వర్షపు నీటిని వృథా



కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడమే భూగర్భ జలాలను పెంపొందించే ఉత్తమ మార్గం. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటా తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించాలి. నీటి సంరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. జల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు నీటి భద్రతను అందించగలం" అని పేర్కొన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులతో కలిసి వాన నీటి సంరక్షణ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం నీటి సంరక్షణ, నీటి సద్వినియోగంపై అవగాహన కల్పిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. వార్డు కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగా రాములు, మహమ్మద్ బాబా షరీఫ్, నాయకులు దేప రాజు, బత్తుల దాసు, చింతల సాయిలు, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ దీప, జూనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్, జేఏఓ శ్రీనాథ్, మహేష్తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఓటరు అవగాహన ప్రచార రథాలకు శ్రీకారం

**ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలి**

**చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్**

తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 16: చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధిలో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఓటర్ల జాబితాలో తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)2026" కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు, ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు ప్రచార రథాలను గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో చైర్‌పర్సన్ జెండా



ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఏ ఒక్క అర్హులైన పౌరుడు కూడా ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఇంటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 25 నుంచి ఆగస్టు 3, 2026 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలను సేకరిస్తారని, ప్రజలు పూర్తి సహకారం అందించి తమ పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేసుకోవాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, బద్రి గాలయ్య, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగా రాములు, మహమ్మద్ బాబా షరీఫ్, స్థానిక నాయకులు దేప రాజు, బత్తుల దాసు, చింతల సాయిలు పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ దీప, జూనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్, జేఏఓ శ్రీనాథ్, మహేష్తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థినిలు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి

- **చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**
- **విద్యార్థినిలు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి: చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి**
- **కేజీబీవీ పాఠశాలలో ఘనంగా అవగాహన సదస్సు**

తొలి అక్షరం/చౌటుప్పల్ జులై 16: విద్యార్థినిలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత ఆశయాలతో సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని చౌటుప్పల్ డీఎస్పీ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరంఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మారుతున్న



కాలానికి అనుగుణంగా సాంకేతికతను మంచి కోసం వాడుకోవాలని, సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ మోసాలు,ఓటీపీ స్కామ్‌లు, నకిలీ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దని,ఎలాంటి అనుమానాస్పద ఆన్‌లైన్ లింకులను క్లిక్ చేయవద్దని విద్యార్థినిలకు వివరించారు.రోడ్డు భద్రతజీవితానికి రక్ష ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం తప్పనిసరి అని తెలిపారు.పాదచారుల భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. బాల్య వివాహాలు,బాలలపై జరిగే వేధింపుల పట్ల విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని,ఎలాంటి సమస్య ఎదురైనా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు,గురువులను గౌరవిస్తూ.. ఆత్మవిశ్వాసంతో చదువుకుని దేశ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థినిలను మోటివేట్ చేశారు. చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బూర్గులలో రూ.8 లక్షల సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేసిన రూ.25 లక్షల అభివృద్ధి నిధులతో**

**తొలి విడత పనులు ప్రారంభం**

**బూర్గుల రూపురేఖలు మారుస్తున్న శంకరన్న నాయకత్వం రాయికల్ శ్రీనివాస్**

తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16: బూర్గుల గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేసిన రూ.25 లక్షల అభివృద్ధి నిధుల్లో తొలి విడతగా ఈ పనులను చేపట్టారు. గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో బూర్గులకు వరుసగా అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు తీసుకొచ్చి బూర్గులను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జన్మించిన గ్రామంలో



అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు.గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ మంజూరు చేసిన రూ.25 లక్షల నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ర్యాకల్ శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిగూడెం సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు

- **సీసీ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : డీఎల్పీఓ ప్రతాప్ నాయక్**



తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 16: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్పై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా స్థానిక పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) ప్రతాప్ నాయక్ స్పష్టం చేశారు.గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో డీఎల్పీఓ ప్రతాప్ నాయక్ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. విచారణ అనంతరం సర్పంచ్‌పై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, అవి అవాస్తవమని స్పష్టం చేశారు.అనంతరం సీఎస్ఆర్ నిధుల ద్వారా దివీస్ సంస్థ సౌజన్యంతో రూ.98 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ పనులకు ఎవరూ ఆటంకాలు కల్పించకుండా సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో 20 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థల యజమానులు తమ స్థలాలకు సంబంధించిన ప్రహరీలు, అరుగులు, ర్యాంపులు లేదా ఇతర నిర్మాణాలు గ్రామపంచాయతీ రికార్డుల ప్రకారం కేటాయించిన స్థలం కంటే ఎక్కువగా ప్రభుత్వ రోడ్డును ఆక్రమించి ఉంటే, వారికి కార్యదర్శి ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. కొలతల ప్రకారం ఆక్రమణలు నిర్ధారణ అయితే వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, 20 అడుగుల రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ఇరువైపులా మిగిలిన ఖాళీ ప్రదేశాల్లో గ్రామపంచాయతీ నిధులతో పూర్తి స్థాయి రోడ్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధికి అడ్డంకులు సృష్టించకుండా ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.

# కే కే కమిటీకి రేపు ఉద్యమకారులు హాజరు కావాలి



తొలి అక్షరం/రామన్నపేట జులై 16:ఉద్యమ కారుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కే కే కమిటీకి 17. 07. 26 న హైదరాబాద్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని ఉద్యమకారులు హాజరు కావాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, లు కోరారు. వారి వెంట మండల అధ్యక్షులు నోముల శంకర్ మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య హాజరైరేపు హైదరాబాద్ లో సెక్రటేరియట్ ముందు గల అమర జ్యోతి భవనంలో ఉమ్మడి వరంగల్ ,కమ్మం ,నల్లగొండ జిల్లాలకు సంబంధించిన ఉద్యమ కారులతో కే కే కమిటీ బృందం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కమిటీకి మన సలహాలు ,సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. మన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

# అబ్దుల్ మజీద్‌కి శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్




తొలి అక్షరం/రామన్నపేట జూలై 16: నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ అబ్దుల్ మజీద్ ని దైద రవీందర్ స్వగృహంలో వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి బీరోలు ఉపేందర్ రెడ్డి మమ్మద్ యూసుఫ్ వంటెపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించిన గర్ధాసు విక్రమ్



తొలి అక్షరం/రామన్నపేట జూలై 16:రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో రోడ్డు ప్రమాదం లో అకాల మరణం చెందిన చినలచ్చి సాయిలు మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చినఇంద్రపాలనగరం సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మందడి విద్యాసాగర్ రెడ్డి,మంటి లింగస్వామి,మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య,రాస వెంకటేష్,రేపాక సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్,చిన్నపాక శ్రీనివాస్, నక్క వెంకటేష్, కాటేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



తొలి అక్షరం/రామన్నపేట జులై 16:తేదీ: 16-07-2026రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతియాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలగూడెం గ్రామ సమీపంలో 15-07-2026 రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రామన్నపేట పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం, తుమ్మలగూడెం గ్రామానికి చెందిన చిన్నలచ్చి సాయిలు (69) తన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా, చిట్యాల వైపు నుండి భువనగిరి వైపు వెళ్తున్న హెచ్ ఆర్ 38 డబ్ల్యూ 9712 నంబరు గల లారీ వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నలచ్చి సాయిలు రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా, విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య చిన్నలచ్చి నరసమ్మ ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు చేయబడిందని రామన్నపేట ఎస్సై జి. సతీష్ పత్రిక ప్రకటనలో తెలిపినారు

# షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ ఎప్పుడూ..? ప్రజల ఆగ్రహం



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో తీవ్ర సమస్యగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల సంఖ్య పెరగడంతో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో చౌరస్తా వద్ద భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని పేర్కొంటున్నారు.చౌరస్తా విస్తరణ చేపట్టాలని సామాజిక నాయకుడు ఆర్.ఎన్. రాము గత కొన్ని నెలలుగా వినూత్న నిరసనలు నిర్వహిస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయానికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోందని, తరచూ చిన్నా పెద్ద ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరిన్ని ప్రమాదాలు జరిగేలోపు షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా విస్తరణ పనులను వెంటనే ప్రారంభించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సర్ ఓట్ల సవరణలో భాగంగా ఒక్క ఓటు కూడా తప్పొద్దు

**- క్షేత్రస్థాయిలో కసరత్తు నెక్కొండలో ఓటర్లు సవరణకేంద్రాల తనిఖీ చేసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్ శృతి.**

**- నెక్కొండ తాసిల్దార్ వేముల రాజ్ కుమార్.**



తొలి అక్షరం/నెక్కొండ జులై 16: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఓటు హక్కుకు అర్హులైన ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా, అదే సమయంలో అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని శిక్షణ డిప్యూటీ కలెక్టర్ శృతి బీఎల్ఓలకు సూచించారు.వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నమోదవుతున్న దరఖాస్తులు, సిబ్బంది నిర్వహిస్తున్న ధ్రువీకరణ ప్రక్రియపై ఆరా తీసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో నివసించకుండా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను గుర్తించి, వాస్తవ పరిస్థితులను నమోదు చేస్తున్న బీఎల్ఓల పనితీరును ఆమె అభినందించారు. గత ఓటరు జాబితాలో ఉన్నప్పటికీ ప్రస్తుతం సుమారు 250 మంది కుటుంబాలు అందుబాటులో లేకపోవడంతో, వారి వివరాలను నిర్ధారించేందుకు బీఎల్ఓలు ప్రతిరోజూ పలుమార్లు సంబంధిత చిరునామాలకు వెళ్లి పరిశీలించడం, స్థానికుల ద్వారా సమాచారం సేకరించడం వంటి చర్యలు చేపడుతున్నారని తెలుసుకుని వారి బాధ్యతాయుతమైన సేవలను ప్రశంసించారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి నమోదు వాస్తవాల ఆధారంగానే జరగాలని శృతి స్పష్టం చేశారు. ప్రజలు కూడా బీఎల్ఓలకు సహకరించి అవసరమైన వివరాలను అందించాలని ఆమె కోరారు.ఈ తనిఖీలో తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్, ఆర్ఐ హంస నరేందర్, ఏఆర్ఐ సుధా, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లకు ఉద్యాన పంటలే ప్రత్యామ్నాయం

**అప్పలరావుపేట గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు**

**- అప్పారావుపేట గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్ కుమార్**





తొలి అక్షరం/నెక్కొండ జులై 16: వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం, అప్పలరావుపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన పంటలలో మెరుగైన సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహనశిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉడుగుల . అశోక్ కుమార్ అధ్యక్షత వహించగా, కేవీకే శాస్త్రవేత్త డా. ఎ. రాజు, ఉద్యాన శాఖ టెక్నికల్ హార్టికల్చర్ అధికారి .సి, రాకేష్, ఎన్ఎస్ఎస్ మాస్టర్ ట్రైనర్ కె. ఉపేందర్ రెడ్డి, నెక్కొండ ఉద్యాన అధికారి తరుణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చి,రాకేష్ టెక్నికల్ హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ పసుపు, అరటి, ఆయిల్‌పామ్ పంటలలో ఆధునిక సాగు పద్ధతులు, సమతుల్య ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగ సామర్థ్యం, సమగ్ర చీడపీడల యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు వివరించారు. అలాగే రైతులు సంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. కె. ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ ప్రస్తుతం రసాయన వ్యవసాయం అధికమవుతున్న నేపథ్యంలో రైతులు పరిశుభ్రమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, సేంద్రియ ఎరువులు, జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ విధానాలను అనుసరించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని వివరించారు. డా. ఎ. రాజు, కేవీకే శాస్త్రవేత్త మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యాన పంటలలో అంతర పంటల సాగు ( అంతర పంటలు ) ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంతర పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడంతో పాటు వాతావరణ ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచించారు.తరుణ్ ఉద్యాన అధికారి, నెక్కొండ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలు, కూరగాయల సాగు, ఆయిల్‌పామ్ విస్తరణతో పాటు వివిధ ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి రైతులకు వివరించారు. అర్హులైన రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు.చివరిగా గ్రామ సర్పంచ్ ఊడుగుల . అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులను ఉద్యాన పంటల సాగు వైపు ప్రోత్సహించేందుకు తాను పూర్తి సహకారం అందిస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హ రైతుకు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిపుణులతో సందేహాలను నివృత్తి చేసుకొని ఉద్యాన పంటల ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకున్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**- మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు ప్రజాప్రతినిధుల పాల్గొనడం**



తొలి అక్షరం/షాద్ నగర్ , జూలై 16: షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథయాత్రలో భక్తులతో కలిసి పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ పెంటయ్య, మురళీమోహన్ అప్పి, సుదీర్, అశోక్, ఎస్పీ శివ, పినమోని గోపాల్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ లోహాటి, తంగడపల్లి శంకర్, మాజీ జెడ్పీటీసీ సాయికృష్ణ, జయప్రకాష్, మురళి, గంగమణి సత్తయ్య, రవితేజతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విజ్ఞాన భారతి విద్యార్థులు ఎంపిక

**- విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్.**



తొలిఅక్షరం/పర్వతగిరి జూలై 16: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామంలోని విజ్ఞాన భారతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు సిరబోయిన రామ్ చరణ్ , దొణికెన వర్షిత్ లు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 15న హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజ్ఞాన భారతి విద్యాలయం చింత నెక్కొండ లోని పాఠశాలలో 10వ, తరగతి చదువుతున్న రామ్ చరణ్ అండర్ 18 విభాగంలో 800 మీ. పరుగు పందెంలో, వర్షిత్ అండర్ 16 విభాగంలో 2000 మీ. పరుగు పందెంలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ తెలిపారు. వీరు ఈ నెల 18న, మెదక్ జిల్లా ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు..ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు రామ్ చరణ్ వర్షిత్ లతో పాటు శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ భూక్యా సురేష్ ను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్జద్ పాషా, అశోక్, రజిత , సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.


# ఊరచెరువు కట్ట నీటిపారుదల కాలవను మరమత్తు చెపించిన నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్

**- పెద్ద కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాదావత్ భీమన్న.**



తొలి అక్షరం/నెక్కొండ జూలై 16: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పెద్ద కొర్పోల్ లో ఊరచెరువుకట్ట నుండి రైతులకు వెళ్లే నీటి పంట కాలువ మరమ్మత్తు పనులను నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఇరిగేషన్ శాఖ నుండి మంజూరు చేయించిన సందర్భంగా మరమ్మత్తు పనులను ప్రారంభం చేసిన కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బీమన్నా,సోసైటీ డైరెక్టర్ మట్టే వెంకటయ్య,పోరండ్ల రామచంద్రు, బొడ్డుపల్లి యాదగిరి, దయ్యాలా వెంకన్న,బాధవత్ వెంకటేష్,అప్పలరావు పేట మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, కర్ర ప్రమోద్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బిర్రు కమల్ హాసన్, కోరే యాదగిరి దయ్యాలా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపాటి పద్మావతి దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/ నెక్కొండ జూలై 16: వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు మల్లంపాటి భాస్కర్ రెడ్డి తల్లి గారైన మల్లంపాటి పద్మావతి అనారోగ్యం తో ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,సొసైటీ డైరెక్టర్ కెవి సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, వజ్రాల శేఖర్ రెడ్డి,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి,మల్లంపాటి సంజీవరెడ్డి,మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అన్వర్,బత్తుల సుబ్బారెడ్డి,మాంటిరిస్సోరి హై స్కూల్ కరస్పాండెంట్ అంజన్ రెడ్డి, మిన్న కంటి నవీన్ రావు,బండి భాస్కర్ రెడ్డి,చల్లా వెంకటరెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా శ్రీ జగన్నాథ రథయాత్ర



**జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ శిరీష**



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16: షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కళింగ కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, డీసీపీ శిరీష ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్నాథ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, సీఐ సీతారాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొంకళ్ల చెన్నయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

**టీఎన్జీఓ వరంగల్ జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్**
**టిజిఈ జేఏసి ఆధ్వర్యంలో "సి పి ఎస్ జనజాగరణ యాత్ర" పోస్టర్ ఆవిష్కరణ**
**జూలై 29న వరంగల్‌లో జరిగే జనజాగరణ యాత్రను విజయవంతం చేయాలని పిలుపు**




**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ జిల్లా కేంద్రంలో జూలై 29 న వరంగల్ పట్టణంలో నిర్వహించనున్న టి ఎస్ సి పి ఎస్ ఈ యు ఉద్యోగ,ఉపాధ్యాయుల జనజాగరణ యాత్ర పోస్టర్‌ను వరంగల్ జిల్లా టి ఈ జాక్ అధ్యక్షులు, టి ఎన్ జి ఓ యూనియన్ అధ్యక్షులు గాజే వేణుగోపాల్ టీజీవో అధ్యక్షులు రామ్ రెడ్డి,పని కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాజే వేణుగోపాల్ మాట్లాడుతూ...2004లో ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం వల్ల గత 22 సంవత్సరాలుగా ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించడంలో సీపీఎస్ పూర్తిగా విఫలమైందని,ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవన భరోసా కల్పించాలంటే పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్)ను పునరుద్ధరించాల్సిందేనని పేర్కొన్నారు.టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో జనజాగరణ యాత్ర జులై 11 నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ యాత్ర ముగింపు సందర్భంగా ఆగస్టు 23న "ఛలో హైదరాబాద్" కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 29 న వరంగల్ పట్టణంలో నిర్వహించనున్న జూలా ఉద్యోగ,ఉపాధ్యాయుల జనజాగరణ యాత్రల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమం లో టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామకృష్ణ జిల్లా కోశాధికారి వొల్లాజి రాజేందర్,టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి సదానందం ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గోవిందరావు యు అశోక్,సృజన్ తేజ,ప్రేమలత,కృష్ణవేణి,గణేశ్,మనోహర్,భవాని,విమల,రఘు,ఉదయ్,చిరంజీవి పాల్గొన్నారు.

# అత్యాధునిక సాంకేతికతను రోగులకు మరింత వేగంగా చేరవేయడమే మా లక్ష్యం

**క్యాన్సర్ చికిత్సలో సరికొత్త విప్లవం**
**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్**
**అత్యాధునిక 'ఇన్-హౌస్ ఎన్ జి ఎస్' సేవలు ప్రారంభం!**
**సమగ్ర జన్యు పరీక్షల ద్వారా క్యాన్సర్ రోగులకు వ్యక్తిగతీకరించిన**
**చికిత్స రిపోర్టుల వేగవంతం,ఊపిరితిత్తులు, రొమ్ము,జీర్ణాశయ క్యాన్సర్ రోగులకు ఎంతో మేలు**
**ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ (క్యాన్సర్ నిపుణులు) డాక్టర్ శిఖర్ కుమార్**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** క్యాన్సర్ నిర్ధారణ,చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెస్తూ... హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ తాజాగా 'ఇన్-హౌస్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్' (ఎన్ జి ఎస్) సదుపాయాన్ని ప్రారంభించింది.క్యాన్సర్ రోగుల జన్యు నిర్మాణాన్ని విశ్లేషించి,వారికి అత్యంత ఖచ్చితమైన,వ్యక్తిగతీకరించిన వైద్యం అందించడంలో ఈ సాంకేతికత కీలక మైలురాయిగా నిలవనుంది.హనుమకొండ యశోద క్లినిక్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ (క్యాన్సర్ నిపుణులు) డాక్టర్ శిఖర్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం వైద్యరంగం సాంప్రదాయ "అందరికీ ఒకే రకమైన చికిత్స" విధానం నుండి 'ప్రెసిషన్ ఆంకాలజీ' వైపు వేగంగా అడుగులు వేస్తోంది.ఆధునిక చికిత్సలైన టార్గెటెడ్ ఓరల్ థెరపీలు,ఇమ్యూన్ చెక్‌పాయింట్ ఇన్హిబిటర్స్ వంటి రోగుల జీవనకాలాన్ని,వారి జీవన నాణ్యతను గణనీయంగా పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో, యశోద హాస్పిటల్స్ సొంతంగా (ఇన్-హౌస్) ఈ ఎన్ జి ఎస్ ల్యాబ్ ఏర్పాటు చేయడం విశేషం. ఇన్-హౌస్ ఎన్ జి ఎస్ వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు, వేగవంతమైన నివేదికలు, ఆసుపత్రి ప్రాంగణంలోనే ఈ పరీక్షలు నిర్వహించడం వల్ల రోగి యొక్క జన్యుపరమైన మార్పులను అత్యంత వేగంగా, ఖచ్చితంగా గుర్తించవచ్చును. పరీక్షా ఫలితాల ఆధారంగా ఆంకాలజిస్టులు ప్రతి రోగి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా చికిత్సను డిజైన్ చేయడానికి వీలవుతుంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల, రొమ్ము, జీర్ణాశయ సంబంధిత క్యాన్సర్లతో పాటు ఇతర కణితుల చికిత్స నిర్ణయాలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. "సొంతంగా ఎన్ జి ఎస్ సదుపాయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రెసిషన్ ఆంకాలజీ విభాగంలో యశోద హాస్పిటల్స్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. అత్యాధునిక సాంకేతికతను రోగులకు మరింత వేగంగా, చేరవ చేయడమే మా లక్ష్యం." అని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది.ఒకే గూటి కింద ప్రపంచ స్థాయి క్యాన్సర్ కేర్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌లో ఇప్పటికే అత్యంత అనుభవజ్ఞులైన మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ నిపుణుల బృందం అందుబాటులో ఉంది.అత్యాధునిక రోబోటిక్ ఆంకోసర్జరీ,భారతదేశంలోనే తొలి రేడియేషన్ థెరపీ వ్యవస్థలతో పాటు,ఇప్పుడు ప్రారంభమైన ఎన్ జి ఎస్ సదుపాయంతో క్యాన్సర్ రోగులకు ఒకే చోట పూర్తిస్థాయి,అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సమగ్ర వైద్య సేవలు లభించనున్నాయి.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది సాయి వెంకట్,విజయ్ కుమార్,అనుదీప్ పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలను చిరస్థాయిగా నిలిపే కార్యక్రమం

**అమరవీరుల స్థూపం ఆవిష్కరణ పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 16:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను భావితరాలకు గుర్తుచేసేలా ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ-జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన నూతనంగా నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఈ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని, వారి ఆశయాలను కాపాడుతూ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జూలై 19న జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ జడ్పీటీసీ వెంకట్రాం రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రవికుమార్ గుప్తా, అంబటి ప్రభాకర్, దంగు శ్రీనివాస్ యాదవ్, జాంగారి రవి, టీ-జేఏసీ నేతలు జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరణకర్, నక్క బాలరాజు, టీజీ శ్రీనివాస్, బిస్వ కృష్ణయ్య, రవీంద్రనాథ్, అర్జునప్ప, మందారం నర్సింహులు, గొర్ల రాము, పరం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కేయూ అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్,పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణలను సన్మానించిన టిఆర్ఎస్ వరంగల్ వెస్ట్ ఇంచార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాకతీయ యూనివర్సిటీ అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ను అదేవిదంగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణన్న లను సన్మానిస్తున్న టిఆర్ఎస్ వరంగల్ వెస్ట్ ఇంచార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ఈ సందర్భంగా డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ...కాకతీయ యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఓ కొత్త అధ్యయనానికి నాంది పలికి అంబేద్కర్ స్టడీస్ సెంటర్ కు డాక్టర్ పుల్ల శ్రీనివాసు ను నియమాకం చేయడం పట్ల కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.అదే విధంగా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాలనే దృఢ సంకల్పంతో,అంబేద్కర్ స్టడీస్ సెంటర్ ను అభివృద్ధి చేసి,ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ను టిఆర్ఎస్ వరంగల్ వెస్ట్ ఇంచార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీస్ ప్రొఫెసర్స్,టీచింగ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్,పరిశోధక విద్యార్థులు,పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల్లో విద్యార్థులకు సీట్లు కల్పించిన బీసీ సేన నాయకులు



**తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 16:** జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న ఆధ్వర్యంలో గురువారం బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పలువురు విద్యార్థులకు ప్రవేశ సీట్లు కల్పించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణన్న చేతుల మీదుగా విద్యార్థులకు సీట్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించడంలో బీసీ సేన ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సూప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జయ శ్రీకాంత్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షులు లింగం యాదవ్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతితో పాటు పలువురు బీసీ సేన నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సహకారానికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగుల భార్యలకు బిపిఎల్ క్రింద రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు


తేది: 14/07/2026
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి గారికి
విషయం: ప్రభుత్వ కొలువు చేస్తూ భార్య పేరుతో రేషన్ కార్డు పొంది ప్రభుత్వ పథకాలు పొందుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న నేరెళ్ల కృష్ణ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విన్నవించుట గురించి.
ఆర్యా,
[illegible]
ఇట్లు
రమేష్
గ్రా॥ అందుకుతండ
మం॥ చిట్యాల, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి
సెల్ : 9866576207
COLLECTOR OFFICE JAYASHANKAR BHUPALPALLY
15 JUL 2026
నోట్: పేరు మార్పిడి జరిగిన దానికి సంబంధించిన జిరాక్స్ కాపీని జతపరుస్తున్నాను

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల భార్యలకు బి పి ఎల్ క్రింద రేషన్ కార్డుల్లో పేర్లను నమోదు చేపించుకుంటూ ప్రభుత్వ పథకాలను అప్పనంగా దోచేస్తున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం అందుకు తండకు చెందిన చెందిన కొత్త పల్లి రాజయ్య కూతురు సంధ్యారాణికి 2017 సంవత్సరంలో పరకాల కు చెందిన నేరెళ్ల కృష్ణతో వివాహం జరిగింది.వివాహం జరిగిన కొద్ది కాలానికి బి పి ఎల్ కింద మంజూరి అయినా రాజయ్య రేషన్ కార్డునుండి సంధ్యరాని పేరును తొలిగించారు.అప్పటికే రాజయ్య అల్లుడు నేరెళ్ల కృష్ణ విద్యుత్ శాఖలో ప్రభుత్వ ఉద్యోగి కావటంతో రేషన్ షాప్ డీలర్ సమాచారంతో అప్పటి రేవన్యూ శాఖ అధికారులు రేషన్ కార్డు నుండి సంధ్యారాని పేరును తొలిగించారు.అప్పటి వరకు అంత బాగానే వున్న నేరెళ్ల కృష్ణ వక్ర బుద్దిని ప్రదర్శించారు.ప్రభుత్వ పథకాలల్లో సైతం లబ్ది పొందాలన్న దురలోచనతో తన పలుకు బడిన ప్రదర్శించి తన భార్య సంధ్యరాణిని రేవన్యూ అధికారులకు చేతివాటం ముట్టచెప్పి తిరిగి కొత్తపల్లి రాజయ్య రేషన్ కార్డులోనే నేరెళ్ల సంధ్యారాణిగా పేరును అదే పేరుతో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందుతున్నారు.అంతే కాకుండ ఇటీవల తన భార్యకు రెండు సార్లు కూడ ఆరోగ్య శ్రీ కింద ఆపరేషన్ లు సైతం చేపించి లబ్ది పొందారు.రేషన్ తీసుకోవటం,ప్రతి బతుకమ్మ పండగలకు ప్రభుత్వం పేదలకు అందించే చీరలను కూడ వదులుకోలేదంటే వారు ఏ విధానాన్ని అవాలంబిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వ ఉద్యోగులే ఇలా ప్రభుత్వన్ని,అటు అధికారులను మోసం చేస్తూ లబ్ధిపొందుతుంటే అధికారులు ఏంచేస్తున్నట్టో అర్థంకాని విషయం.నేరెళ్ల కృష్ణ ఇప్పుడు కూడ అధికారులను మేనేజ్ చేస్తున్నట్టు కనిపిస్తుంది.దీంతో రమేష్ అనే వ్యక్తి పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను అప్పనంగా దోచుకు తింటూ ప్రభుత్వ కొలువు చేస్తూ ప్రభుత్వన్ని మోసం చేస్తున్న నేరెళ్ల కృష్ణ,అయన సతీమణి సంధ్యారాణి పై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా వెదలెక్స్ స్టార్ ఆయుర్వేద స్టోర్ ప్రారంభం



**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, డాక్టర్ కీర్తన రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 16:** షాద్‌నగర్ పట్టణంలోని పరమేశ్వర థియేటర్ ఎదురుగా, రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెదలెక్స్ స్టార్ ఆయుర్వేద స్టోర్ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, డాక్టర్ కీర్తన రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, ఆయుర్వేదం ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకమైన వైద్య విధానమని అన్నారు. ఆధునిక వైద్యంతో పాటు ఆయుర్వేదానికి కూడా ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, సహజ సిద్ధమైన ఉత్పత్తులు ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.డాక్టర్ కీర్తన రెడ్డి మాట్లాడుతూ, షాద్‌నగర్ ప్రజలకు నాణ్యమైన ఆయుర్వేద, నేచురల్, ఆర్గానిక్ ఉత్పత్తులను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. రక్తపోటు, థైరాయిడ్‌తో పాటు పలు ఆరోగ్య సమస్యలకు ఉపయోగపడే ఆయుర్వేద ఉత్పత్తులు స్టోర్‌లో లభిస్తాయని చెప్పారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సర్వర్ పాషా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొకళ్ల చెన్నయ్య, కవిత సురేందర్ రెడ్డి, అగ్గనూర్ గౌరీశంకర్, కిట్టు శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్, సాయి రెడ్డి, సౌత్ ఏరియా మేనేజర్ సంజయ్ కె.జె., అగ్గనూర్ చిన్నబస్వం, సంస్థ ప్రతినిధులు, సేల్స్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల వాక... నెత్తుటి కేక...
# మా ఆషాడ బోనాల జాతర!

అగ్నిగుండాల తపస్సును నెత్తిన మోస్తూ
అమ్మలగన్న అమ్మను గుండెల్లో కొలుస్తూ,
ఆషాడపు మేఘం గర్జించిన వేళ...
ధరహాసమై సాగింది మా బోనాల హేల!
ఇది కేవలం కుండల పండుగ కాదు...
ఈ మట్టి రక్తం ఉడికిన విశ్వరూపం!
వేప ఆకుల పచ్చని కత్తి పదునులో
పసుపు, కుంకుమల
వీర తిలకపు మెరుపులో,
దుష్టశక్తుల గుండెలు అదిరిపోయే గర్జన!
డప్పు దరువుల దడదడలు గుండెల్లో
మారుమోగగా,
శివసత్తుల సిగలు ఊగి భువి కంపించగా...
రౌద్ర రూపంతో పోతురాజుల కొరడా
ఝుళిపిస్తుంటే,
మొక్కుల ముడుపులతో
మైసమ్మ కోవెల మురిసిపోతుంది!
కరువులు కాటకాలను చీల్చి
చెండాడేందుకు,
కలరా మహమ్మారిని
కాలి కింద తొక్కేందుకు...
ఘటాల ఊరేగింపుతో
కదలివచ్చింది ఆదిశక్తి,
ఇదే తెలంగాణ ఆత్మగౌరవ
ప్రతీక అయిన పరమ భక్తి!
ఈ నేల మీద పుట్టడం ఒక యోగం,
అమ్మకు బోనం సమర్పించడం ఒక భోగం!
జగమంతా మెచ్చే తెలంగాణ సంస్కృతి
వైభవం, తరతరాలకీ తరగని అస్తిత్వాల
సింహనాదం

– రచన:తాడూరి సంపత్ నియర్ రిపోర్టర్



## షాద్‌నగర్‌లో రేపు నాలుగు గంటల పాటు విద్యుత్ అంతరాయం



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** షాద్‌నగర్ టౌన్ సబ్‌స్టేషన్ పరిధిలో రేపు (జూలై 17, శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రైల్వే ఫీడర్‌లో చెట్ల కొట్టివేత, మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ జి. వినోద్ తెలిపారు. రైతు కాలనీ, తిరుమల కాలనీ, వేంకటేశ్వర కాలనీ, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (బ్లాక్ ఆఫీస్), అంబేద్కర్ కాలనీ, శ్రీనివాస్ కాలనీల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ కోరింది.

## కుమ్మరుల తొలి బోనం జాతరకు షాద్‌నగర్ నుంచి ఘనంగా బయలుదేరిన భక్తులు



**తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 16:** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీ కనకాల కట్ట మైసమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న కుమ్మరుల తొలి బోనం జాతరకు షాద్‌నగర్ నియోజకవర్గ కుమ్మరి సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. సంఘం అధ్యక్షుడు నడికూడ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతర బృందాన్ని సంఘం అధ్యక్షుడు జెండా ఊపి ప్రారంభించారు. అమ్మవారి ఆశీస్సులతో జాతర విజయవంతం కావాలని కోరుతూ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు, సభ్యులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని భక్తి భావాన్ని చాటారు.

## కరీంనగర్ అభివృద్ధే లక్ష్యం.. భారీ నిధులతో నగర రూపురేఖలు మారుస్తాం: కేంద్ర మంత్రి బండి సంజయ్

**తొలి అక్షరం/కరీంనగర్,జూలై 16:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, కేంద్రం నుంచి భారీ నిధులు తీసుకువచ్చి నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ నగరంలోని 36వ డివిజన్ మారుతీనగర్లో రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు, అలాగే 27వ డివిజన్ శివాజీనగర్లో రూ. 49 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ, అమృత్-1, అమృత్-2, అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్ వంటి పథకాల ద్వారా ఇప్పటికే కరీంనగర్‌కు వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని తెలిపారు. ఇటీవల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ. 840 కోట్ల నిధులు మంజూరయ్యాయని, అదనంగా మరిన్ని నిధులు కూడా రానున్నాయని చెప్పారు. ఈ నిధులతో నగరంలో



మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఆధునిక పట్టణ మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పాటు శివారు ప్రాంతాల గల్లీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి కరీంనగర్ రూపురేఖలను మార్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తన పదవీకాలంలో కరీంనగర్ అభివృద్ధి కోసం సుమారు రూ. 22 వేల కోట్లకు పైగా నిధులు సమీకరించినట్లు బండి సంజయ్ తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి 12-బి హోదా, లా కళాశాల మంజూరు, ఎస్ఆర్ఆర్ కళాశాలకు



అటానమస్ హోదా, తీగలగుట్టపల్లి ఆర్ఓబీ నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రులకు ఆధునిక పరికరాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకువచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## ఘనంగా సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ నేతలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం చెందిన నాయకుడు చెంది తిరుపతి రెడ్డి జన్మదినశీసందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వవేశర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, సీనియర్ నాయకుడు కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నేతలు బాలరాజు గౌడ్, మురళీమోహన్(అప్పి), సయ్యద్ ఖదీర్,మహ్మద్ ఇబ్రహీం,వివిధ గ్రామల సర్పంచి బాబు నాయక్, చందు నాయక్, జంగారి రవి, శంకర్, జంగయ్య, సోలిపూర్ అనిల్, రవితేజ, లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ అశోక్ ,గంగమోని సత్తయ్య, నెహ్రూ నాయక్, చటన్ పల్లి రాజు, మంగ అశోక్, మనీష్,కత్తి చంద్రశేఖర్ అప్ప,కృష్ణ రెడ్డి,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ కార్యకర్త మృతి ఉద్యమానికి తీరని లోటు: అడ్వకేట్ నిషాని రామచంద్రం



**తొలి అక్షరం/కరీంనగర్,జూలై 16:** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యకర్త, సైదాపూర్ మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన కొయ్యేడ మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పార్టీకి, ఉద్యమానికి తీరని లోటని బీఎస్పీ చీఫ్ జోన్ ఇన్‌చార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం పేర్కొన్నారు. మధు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ సివిల్ ఆసుపత్రికి తరలించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్‌తో కలిసి నిషాని రామచంద్రం ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దహన సంస్కారాల కోసం పార్టీ తరఫున రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మధు మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుని కుటుంబానికి అండగా నిలిచారు. ప్రమాదంలో గాయపడిన మధు కుమార్తె అక్షిత (8)ను మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమెకు ఉత్తమ వైద్యం అందించాలని నిషాని రామచంద్రం ఎంజీఎం వైద్యులను కోరారు. ఈ సందర్భంగా ప్రమాదానికి కారణమైన కడారి రాజశేఖర్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాహనాల తనిఖీల సమయంలో కేవలం జరిమానాలు విధించడం కాకుండా, వాహనదారులకు బీమా (ఇన్సూరెన్స్) తప్పనిసరిగా ఉండేలా పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. చింతలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై నిర్మించిన గద్దెలు వంటి అక్రమ నిర్మాణాల వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్, పార్లమెంట్ ఇన్‌చార్జి దొడ్డే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఇల్లెందు రమేష్, హుజురాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జిలు వేల్పుల మల్లేశం, అంబాల ప్రభు, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు గిన్నారపు మహేందర్, అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షుడు కండె తిరుపతి, మాజీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, బోయిని బాబు, మంద సమ్మయ్య పాల్గొన్నారు.

## భక్తుల వద్దకే విచ్చేసే భగవంతుడే జగన్నాథుడు

### - ధర్మరక్షణకు రథయాత్ర స్ఫూర్తి - నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 16:** ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ శ్రీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా షాద్‌నగర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పూరీ జగన్నాథ రథయాత్ర భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఏడాది భక్తుల వద్దకే స్వయంగా శ్రీ జగన్నాథుడు విచ్చేసి దర్శనమివ్వడం ఈ మహోత్సవం విశిష్టత అని పేర్కొన్నారు. జగన్నాథుడు, అన్నయ్య బలభద్రుడు, సోదరి సుభద్రాదేవితో కలిసి రథయాత్రగా భక్తులకు దర్శనమివ్వడం భక్తి, సమానత్వం, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని తెలిపారు. ధర్మానికి విరుద్ధంగా నడిచే శక్తులు చివరికి జగన్నాథుని రథచక్రాల కింద నలిగిపోతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందని, ధర్మాన్ని అనుసరించే వారిపై స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. పూరీ జగన్నాథ ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం నేడు దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించబడుతోందని తెలిపారు. షాద్‌నగర్‌లో కూడా ఒడిశా రాష్ట్రానికి చెందిన భక్తులు ప్రతి సంవత్సరం రథయాత్ర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీ జగన్నాథ స్వామి అనుగ్రహంతో దేశంలో ధర్మరక్షణ, సమాజంలో శాంతి, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, నరసింహ గౌడ్, మల్చం మురళి, రాట అశోక్, వంశీకృష్ణ, శ్రీనివాసాచారి, మల్చం రాము, రవి నాయక్ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నా ఫొటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్




బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై ఆసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.

--------------

# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న


## రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల




ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహాప్రభు జగన్నాథ్ విడుదలపై స్టే

### నేడు విచారించనున్న సుప్రీం కోర్టు




ఎ లీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

# నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే : అఖిల్

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.

----------



# డబ్బుల కోసమే సినిమాల్లోకి వచ్చా..

### ఒకప్పుడు కూలీ పని కూడా చేశా: విజయ్ సేతుపతి



సినిమా పరిశ్రమలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా, కేవలం తన అద్భుత నటనతో 'మక్కల్ సెల్వన్' (ప్రజల నటుడు)గా ఎదిగిన విజయ్ సేతుపతి.. తమిళ, తెలుగు ప్రేక్షకులలో సంపాదించుకున్న గుర్తింపు ప్రత్యేకమైనది. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి కష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి పంచుకున్న విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి."చిన్నప్పుడు మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేది. మా నాన్న మా కోసమే చాలా అప్పులు చేశారు. అవి తీర్చలేక సతమతమయ్యేవాళ్లం. కొన్నిసార్లు అప్పులవాళ్లు మా ఇంటిపైకి గొడవకు వచ్చేవారు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని" అని సేతుపతి గుర్తుచేసుకున్నారు.ఎన్ని కష్టాలున్నా ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు నాన్న బుల్లెట్ బండిపై వస్తూ ఫ్రైడ్ రైస్ తెచ్చేవారని, కుటుంబమంతా కలిసి దాన్ని పంచుకుని తినే ఆ క్షణాలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని చెప్పారు. నటుడు అవ్వాలనేది విజయ్ సేతుపతి లక్ష్యం కాదట. కేవలం కుటుంబ బాధ్యతలు, డబ్బుల కోసమే ఆయన రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సినిమాల్లోకి రాకముందు ఆయన స్కూల్ రోజుల్లో కూలీ పనికి వెళ్లారు. ఆ తర్వాత రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత దుబాయ్ వెళ్ళి అక్కడ అకౌంటెంట్‌గానూ ఉద్యోగం చేశారు.దుబాయ్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత నాటక రంగానికి చెందినవారితో ఏర్పడిన పరిచయమే విజయ్ సేతుపతి జీవితాన్ని మలుపు తిప్పింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ.. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత 'సూదు కవ్వమ్', 'విక్రమ్ వేద', 'పిజ్జా', 'మహారాజా' వంటి విలక్షణమైన చిత్రాలతో స్టార్ హీరోగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# కష్టాలు లేనిది ఎవరికి?

### : నటుడు 'శుభలేఖ' సుధాకర్



'శుభలేఖ' సుధాకర్ .. విభిన్నమైన పాత్రలకు కెరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తారు. ఇటు సినిమాలలోను .. అటు సీరియల్స్ లోను ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించి మెప్పించినవారాయన. తాజాగా ' సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మొదటి నుంచి కూడా నటన అంటే చాలా ఇష్టంగా ఉండేది. అదే నన్ను సినిమాల వైపుకు నడిపించింది. 'శివ' సినిమా తరువాత చాలా గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో నేను చాలా ఇబ్బందిపడ్డాను. ఏం చేయాలో .. ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి అది" అని అన్నారు."జీవితంలో కష్టాలు లేనివారంటూ ఎవరూ ఉండరు. ఎవరికి ఉండవలసిన కష్టాలు వారికి ఉంటూనే ఉంటాయి. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డాను. అందువలన నాకు ఆకలి బాధ తెలుసు. ఎవరైనా ఆకలి అంటే.. సాయం చేయకుండా ఉండలేను. అలా ఎంతోమందికి సాయం చేసినవాడిని నేను. అయితే కొంతమంది దానిని అవకాశంగా తీసుకుంటున్నారని గ్రహించిన తరువాత, అవసరం ఏమిటనేది తెలుసుకున్న తరువాతనే సాయం చేయడం మొదలుపెట్టాను" అని చెప్పారు. 'ఒకానొక సమయంలో సినిమాలలో పూర్తిగా అవకాశాలు తగ్గినప్పుడు టీవీ సీరియల్స్ నాకు అన్నం పెట్టాయి. అందువలన నేను వాటితోనే బిజీ అయ్యాను. ఈ మధ్య కాలంలో మళ్లీ సినిమాలలో మంచి వేషాలు పడుతున్నాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది. టీవీ .. సినిమా అనే వాటిని నేను వేరుగా చూడను. నటుడిగా ముందుకు వెళుతున్నానా లేదా అనేది మాత్రమే చూస్తాను. నేను భగవంతుడిని బలంగా నమ్ముతాను. మన ప్రయత్నం మంచిదైతే .. అందులో నిజాయితీ ఉంటే ఆయన సాయం తప్పకుండా అందుతుంది" అని అన్నారు.